
రేపు రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం



2 లో

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
ఆదివారం 23-6-2024
పేజీలు :8



# తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలి

**శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలి**

**శ్రీశైలం హైడల్ ద్వారా పెద్ద ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి సమీక్ష**

**తెలంగాణలో రెప్పపాటు కూడా కరెంటు కోతలు లేవు**

**శ్రీశైలంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు గారు కుటుంబ సభ్యులు**



ఖమ్మం ప్రతినిధి, జూన్ 24 ప్రజాజ్యోతి: ప్రపంచంలో తెలుగువారు ఎక్కడ ఉన్న వారి అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, శ్రీశైల మల్లికార్జున, భ్రమరాంబిక అమ్మవారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆశించినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన కుటుంబ సభ్యుల తో పాటు, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, రాజేష్, మెగా రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎన్నం శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి శ్రీశైల మల్లికార్జున దర్శనం చేసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఇరు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి, ఋతుపవనాలు బలంగా వీచాలని, పంటలు సమృద్ధిగా పండాలని ఆ దేవుని ప్రార్థించాను అని తెలిపారు. కరువు కాటకాలు అనేవి లేకుండా అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని,

2 లో



# ఐటీఐలకు మహర్దశ

**ములుగురోడ్డులోని వరంగల్ ఐటీఐ**

**ఉమ్మడి జిల్లాలో ఏటీసీలుగా మూడు ఐటీఐలు**

**టీటీఎల్‌తో ఒప్పంద ఫలితం**

**ఒక్కొకదానిపై రూ.50 కోట్ల వ్యయం**

**కొత్తగా ఆరు సరికొత్త కోర్సులు**

**ఆధునిక హంగులతో కొత్త భవనాల నిర్మాణం**

**అడ్డంకిగా మారుతున్న స్థలాల కొరత**

హనుమకొండ, అరకొర వసతులతో కూనారిల్లుతున్న ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలు (ఐటీఐ)లు త్వరలో కొత్తరూపును సంతరించుకోబోతున్నాయి. కాలం చెల్లించిన సంప్రదా య కోర్సులతోనే ఇప్పటికీ నెట్టుకువస్తున్న ఈ ఐటీఐల లో ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యంగా ఆధునాతన సాంకేతిక కోర్సులు త్వరలో ప్రారంభం కానున్నాయి. అన్ని హంగులతో కూడిన ప్రత్యేక భవనాల నిర్మాణం జరుగబోతున్నది. దీనితో ఐటీఐలంటే విద్యార్థులు, వారి తల్లితండ్రులు చిన్నచూపు చేసే పరిస్థితి మారనున్నది. ఐటీలను ఆధునాతన సాంకేతిక శిక్షణా సంస్థలుగా (ఏటీసీ) మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఐటీఐలను ఏటీసీలుగా మార్చేం దుకు టాటా టెక్నాలజీ లిమిటెడ్‌తో (టీటీఎల్) ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోవడంతో వాటి దశ, దిశ మారనున్నది.

మిగతా 5 లో

# అంగన్వాడీ టీచర్లకు నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్ పై ప్రత్యేక శిక్షణ.

**ఐసిడిఎస్ సిడిపిఓ చావా కమల ప్రియ.**





**ముదిగొండ జూన్24(ప్రజా జ్యోతి) :** నవీకరించిన పూర్వ ప్రాథమిక విద్యా సిలబస్ పై అంగనవాడి టీచర్లకు మూడు రోజులు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు ఐసిడిఎస్ సిడిపిఓ చావా కమల ప్రియ అన్నారు.మండల కేంద్రమైన ముదిగొండ రైతు వేదికలో అంగనవాడి టీచర్ల శిక్షణా కార్యక్రమంలో సిడిపిఓ కమల ప్రియ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలని లక్ష్యంతో 2024 -25 విద్యా సంవత్సరం నుంచి అంగన్వాడీ కేంద్రాల్లో నూతన బోధన విధానాన్ని రూపొందించామన్నారు. చిన్నారులకు క్రమశిక్షణకలిగిన నూతన విద్యా బోధనతోపాటు వారి ఆరోగ్యాన్ని పరీక్షించేందుకు పోషక విలువలు కలిగినఆహారాన్ని అందిస్తామన్నారు. తల్లులందరూ ఈ విషయాన్ని గుర్తించి రెండు సంవత్సరాలు నిండిన పిల్లలందరినీ అంగనవాడి కేంద్రాలకు పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైని షాకిర,తనికెళ్ల సెక్టార్ సూపర్వైజర్ విజయలక్ష్మి, ముదిగొండ సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి, బాణాపురం సెక్టార్ సూపర్వైజర్ రాజకుమారి ,చిరుమర్రు సెక్టార్ సూపర్వైజర్ సావిత్రి, బ్లాక్ కోఆర్డినేటర్ షామిలి ,అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సు కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం : జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు



**ఖమ్మం ప్రతినిధి, జూన్ 24 ప్రజాజ్యోతి:** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి రైతు రుణమాఫీ చేసి రైతుల శ్రేయస్సు కోసం పాటుపడేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల్ల దుర్గాప్రసాద్ అన్నారు. రైతు రుణమాఫీ నిర్ణయం తీసుకున్న సందర్భంగా సోమవారం జిల్లా కేంద్రంలోని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ పూనకొల్లు నీరజ, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, మిక్కిలినేని నరేంద్ర, తుపాకుల ఎలగొండ స్వామి, కొత్త సీతారాములు, వద్దే బోయిన నరసింహారావు ఎనాగండ్ల దీపక్ చౌదరి, కార్పొరేటర్లు కమర్తపు మురళి,దుద్దు కురి వెంకటేశ్వర్లు,కొత్తపల్లి నీరజా, పాలపు వెంకటరమణ, మల్లీడు వెంకటేశ్వర్లు, మల్లీడు జగన్,పల్లెబోయిన చంద్రం గజ్జల వెంకన్న, లకావత్ సైదులు,మందడపు మనోహర్,పుచ్చకాయల వీరభద్రం, అబ్దుల్ రషీద్, తాత రఘురాం,బమ్మిడి శ్రీనివాస్,కమతం రామకృష్ణ,పాలకుర్తి నాగేశ్వరరావు, బాణాల లక్ష్మణ్, తల్లాడ రమేష్, కలవకుంట్ల గోపాల్,ధనలా వెంకటరమణనాగులో మీరా, గుంటుపల్లి శ్రీదేవి,మేదరమట్ల స్వరూపారాణి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు..

# గ్రామీణ వైద్యులపై ఐఎంఏ డాక్టర్ల దాడులను ఆపాలి

**ఆర్ఎంపిలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి.**


**ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి.**

**సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచారి.**



**కారేపల్లి, జూన్ 24, ప్రజా జ్యోతి:** సమాజంలో ఒకరో ఇద్దరో గ్రామీణ వైద్యులు చేసిన తప్పిదాలకు గ్రామీణ వైద్యుల వ్యవస్థని ఐఎంఏ డాక్టర్లు దాడులు చేసి నిర్మిలించాలనుకోవడం సరైన పద్ధతి కాదని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతరపు వెంకటాచారి అన్నారు.సోమవారం ఆయన మండల కేంద్రమైన కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్రంలోని కొందరు గ్రామీణ వైద్యులపై ఐ ఎం ఏ డాక్టర్ల బృందాలు తనిఖీలు చేసి ఆర్ఎంపీలను భయభ్రాంతులకు గురి చేయటం తగదన్నారు. మారుమూల ప్రాంతాలలో పనిచేస్తున్న ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం వినియోగించుకోవాలని అందుకు అనుగుణంగా ప్రభుత్వం శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేయాలని కోరారు.ఐకాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తామని కాంగ్రెస్ పార్టీ మ్యానుఫ్యాక్టోలో పెట్టిందని ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఎంతో అభివృద్ధి చెందిందని చెబుతున్న నేతలు మారుమూల గ్రామాలలో పేదలకు వైద్యం అందించే విషయంలో ఇంకా వెనకడుగు వేయటం సరైంది కాదన్నారు.ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా గ్రామీణ వైద్యుల పక్షాన జీవో విడుదల చేసి ఆర్ఎంపీలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# బెటర్మెంట్ ఫలితాలలో శ్రీ నారాయణ హవా





**సత్తుపల్లి జూన్24 ప్రజా జ్యోతి ఆసి:** ఇంటర్మీడియట్ బెటర్మెంట్ సోమవారం ప్రకటించిన ఫలితాలలో శ్రీ నారాయణ కళాశాలకు స్టేట్ టౌన్ ఫస్ట్ సాధించినట్లు కళాశాల డైరెక్టర్, చైర్మన్ వనమారెడ్డి మధుసూదన్ రెడ్డి ఎంపిహెచ్ రామకృష్ణమాచార్యులు ఓ ప్రకటనలో తెలిపారు. కళాశాలకు చెందిన ఎంపీసీ గ్రూప్ ఎన్ సి హెచ్ శ్రీ సఖవరుణ్ 470/468 స్టేట్ టౌన్ ఫస్ట్ సాధించాడు. అజయ్ ఆకాష్ గోవర్ధన్ ఎంపీసీ గ్రూపులో 470 గాను 467 స్టేట్ సెకండ్ సాధించారు. బైపీసీ గ్రూపులో సింధు 440 మార్కులకు గాను 429 మార్కులను సాధించి టౌన్ సెకండ్ కాలేజీ ఫస్ట్ ర్యాంక్ సాధించింది వీరిని అధ్యాపక బృందం కృష్ణారెడ్డి, రాజాకృష్ణ అధ్యాపకులు అభినందించారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



**ఖమ్మం టౌన్, జూన్ 24 ప్రజాజ్యోతి:** ఖానాపురం ఆరవ డివిజన్ కొలిపాక ఫంక్షన్ హాల్ లో యశోద హాస్పిటల్ మలక్ పేట, శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం, యాపిల్ దంత వైద్యశాల, మరియు యల్లంపల్లి హనుమంతరావు సహకారంతో గుండె, బిపి, షుగర్,కంటి, దంత పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని డాక్టర్ తుమ్మల యుగంధర్, మేయర్ పూనకల్లు నీరజ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువాల దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి సైదుబాబు, మందడపు మనోహర్, ఆరో డివిజన్ అధ్యక్షుడు యడవల్లి వీరయ్య గౌడ్ తాళ్లూరి రాము ,చంద్ర శశి కుమార్ ,గౌని రమేష్ ,తాళ్లూరి వెంకటేశ్వరరావు ఆలూరు మొగులయ్య ,నల్లమల శ్రీనివాసరావు ,కన్నీటి నారాయణ చల్లగుండ్ల వెంకటేశ్వర్లు , వట్టికూటి సైదులు, తమ్మినేని వెంకటేశ్వరరావు, ఏలూరి శ్రీనివాసరావు భిక్కసాని సరూప , కమలమ్మ , భిక్కసాని లక్ష్మి,సులోచన తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ బెటర్మెంట్ పరీక్ష ఫలితాల్లో పాగి శశాంక్ ప్రతిభ

**రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన పాగి శశాంక్**

**మధిర జూన్ 24 ప్రజా జ్యోతి :** ఇంటర్మీడియట్ బెటర్మెంట్ పరీక్షా ఫలితాల్లో మధిర ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ పాగి బాలస్వామి కుమారుడు పాగి శశాంక్ 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్ష ఫలితాల్లో ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి 467 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం పొందారు. రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన శశాంకును మధిర ప్రాంతానికి చెందిన పలువురు ప్రముఖులు అభినందనలు తెలిపారు



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్

**ఖమ్మం టౌన్, జూన్ 24 ప్రజాజ్యోతి:** ఖానాపురం ఆరవ డివిజన్ కొలిపాక ఫంక్షన్ హాల్ లో యశోద హాస్పిటల్ మలక్ పేట, శరత్ మాక్స విజన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఖమ్మం, యాపిల్ దంత వైద్యశాల, మరియు యల్లంపల్లి హనుమంతరావు సహకారంతో గుండె, బిపి, షుగర్,కంటి, దంత పరీక్షలు ఉచితంగా నిర్వహించారు .ఈ కార్యక్రమాన్ని డాక్టర్ తుమ్మల యుగంధర్, మేయర్ పూనకల్లు నీరజ మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువాల దుర్గాప్రసాద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కమర్తపు మురళి, రావూరి సైదుబాబు, మందడపు మనోహర్, ఆరో డివిజన్ అధ్యక్షుడు యడవల్లి వీరయ్య గౌడ్ తాళ్లూరి రాము ,చంద్ర శశి కుమార్ ,గౌని రమేష్ ,తాళ్లూరి వెంకటేశ్వరరావు ఆలూరు మొగులయ్య ,నల్లమల శ్రీనివాసరావు ,కన్నీటి నారాయణ చల్లగుండ్ల వెంకటేశ్వర్లు , వట్టికూటి సైదులు, తమ్మినేని వెంకటేశ్వరరావు, ఏలూరి శ్రీనివాసరావు బిక్కసాని సరూప , కమలమ్మ , భిక్కసాని లక్ష్మి,సులోచన తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి , సంక్షేమం కాంగ్రెస్ కు రెండు కళ్ళు.

**సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుగులోత్ శ్రీను నాయక్.**

**కారేపల్లి, జూన్ 24 ప్రజా జ్యోతి :** అభివృద్ధి ,సంక్షేమం కాంగ్రెస్ కు రెండు కళ్ళు అని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ రైతుబంధు మండల అధ్యక్షుడు గుగులోత్ శ్రీను నాయక్ అన్నారు. సింగరేణి మండలం చిమ్మా తండాలో సోమవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇప్పటివరకు అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి అన్ని వర్గాల ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నదన్నారు. మహిళలకు బస్సు ఫ్రీ ,500 కే గ్యాస్, రైతుబంధు సాయం, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ వంటి పథకాలను పకడ్బందీగా అమలు చేస్తోందన్నారు. అదేవిధంగా రైతుల కోసం ఎరువులు, విత్తనాలు సైతం సొసైటీలలో అందుబాటులో ఉంచారని, రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడానికి ప్రణాళికలు కూడా రూపొందిస్తుందన్నారు. ఆగస్టు 15 నాటికి రైతు రుణమాఫీ సైతం పూర్తవుతుందన్నారు. ఇంకా జూలై 1 నుండి మహిళలకు 2500 రూపాయలు ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు.



# ఓడిన నైతిక విలువ బిజెపిదే

**ఎన్నడూ లేని విధంగా ప్రజలు బిజెపిని ఆదరించి నారు.**

**మెట్టు మెట్టు ఎక్కుతాం.. బిజెపి బలాన్ని పెంచుతాం.... బిజెపి నాయకుడు తాండ్ర వినోద్ రావు.**

**బిఆర్ఎస్ తీరు వలనే సింగరేణి పై గందరగోళం.**

**నేడు ఉప ముఖ్యమంత్రి బట్టి చేసిన పని నాడు బిఆర్ఎస్ ప్రభుత్వం చేయలేదు.... జిల్లా అధ్యక్షుడు గల్లా**



**సత్తుపల్లి జూన్24 ప్రజా జ్యోతి ఆ.సి:** పార్లమెంటు ఎన్నికలలో ఓడిపోయిన నైతికంగా విజయం బిజెపిని వరించిందని పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. సోమవారం స్థానిక పట్టణంలోని భాజపా కార్యాలయంలో మండల అధ్యక్షుడు పాలకొల్లు శ్రీనివాసరావు అధ్యక్షతన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకుడు వినోద రావు, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో లేని విధంగా బిజెపిని జిల్లాలో ప్రజలు ఆదరించారని ,మతతత్వ పార్టీ అని విమర్శించిన నాయకులకు ముచ్చెమటలు పట్టించేలా, ప్రజలు కులమతాలకు అతీతంగా1.20 లక్షలు ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియ జేశారు. పార్టీని మరింత బలోపేతం చేసే విషయం పై అడుగు వేస్తూ రానున్న మున్సిపాలిటీ, పంచాయతీ, కోఆపరేటివ్ ఎన్నికలలో ,మారుమూల పల్లెలకు వెళ్లి కేంద్ర ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలను వివరించి విజయ బావుట ఎగరవేస్తామన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎయిర్ పోర్ట్ నిర్మాణ విషయంలో, ఖమ్మం కొత్తగూడెం నాయకులు మరియు మహబూబాబాద్ పార్లమెంట్ కాంటెస్టెడ్ అభ్యర్థి సీతారాం నాయక్ మరియు ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు నాయకత్వంతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిర్మాణం జరిగేలా కేంద్రంతో మాట్లాడు తామన్నారు. అదేవిధంగా తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు పామాయిల్ బోర్డు ఏర్పాటుకు సంబంధించిన పామ్ ఆయిల్ అసోసియేషన్ తో చర్చలు జరిపామని, త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రి తో మాట్లాడుతామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో సేంద్రియ వ్యవసాయాన్ని ఎక్కువ ప్రోత్సహించేలా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బయో యూనిట్స్ ప్రారంభించాలని అన్నారు. అందుకు కేంద్ర సహకారాన్ని కోరుతున్నాను అన్నారు. స్థానికంగా సింగరేణి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని అదే సమస్యలు పరిష్కారానికి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయన్నారు. సమస్యలకు పరిష్కారంలో భాగంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ని సత్తుపల్లి కి తీసుకొస్తామన్నారు. సమస్యలకు పరిష్కారం లో భాగంగా సింగరేణి సీఎండీ నీ త్వరలో కలవబోతున్నామని తెలిపారు. తాను గెలిచిన 7 నెలల్లో గృహ నిర్మాణం చేపడతామని చెప్పిన ఎమ్మెల్యే ఎందుకు ఆ విధంగా ముందుకు సాగటం లేదని ప్రశ్నించారు. సీతారామ భూ నిర్వాసితులకు ఇచ్చిన హామీ ఏమైంది అన్నారు. మూడు నెలల్లో 100 కోట్ల అభివృద్ధి పనులు అన్న నాయకులు ఆ నిధులు ఎక్కడి నుంచి వచ్చాయో శ్వేత పత్రం అందజేయాలని కోరారు. కేంద్ర రాష్ట్రాల నుండి వస్తున్న సి ఎస్ ఆర్ ఫండ్స్ ద్వారా రైతులకు వ్యవసాయ పనిముట్లు, స్కిల్ డెవలప్మెంట్ కొరకు ఉపయోగించాలి అని. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌర విస్తూ, ప్రజల మధ్యనే వుంటూ నిరంతరం ప్రజల కోసం పోరాడతామని రానున్న రోజులను పార్టీ శ్రేణులతో కలిసి ప్రజల మధ్యకు వెళ్లి వారి కష్టసుఖాలలో తోడుంటాను అన్నారు ,గత ఎన్నికల్లో తమకు సహకరించిన మీడియా పాత్ర మరువలేదని కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీకి పెద్ద ఎత్తున ప్రజల సహకరించి పెద్ద బాధ్యతలు అప్పగించారని ,కాంగ్రెస్ టిఆర్ఎస్ లో ఓటర్లను ఎన్ని విధాలుగా ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా బిజెపికి అండగా నిలిచారని వారందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను అన్నారు. సింగరేణి విషయాలు కేంద్రంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని సింగరేణిలో కేంద్రం వాటా 49 శాతం ఉంటే, రాష్ట్ర ప్రభుత్వ వాటా 51% ఉందని గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం సైతం లెక్కచేయకుండా ద్వంద వైఖరి అవలంబించడంతోనే నేడు సింగరేణికి ఈ పరిస్థితి వచ్చింది అన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఓ ప్రతి నిధుల బృందాన్ని ఏర్పాటు చేసి అప్పటి బొగ్గు గనులు శాఖ మంత్రిని కలిసినట్లయితే ఇంత నష్టం జరిగేది కాదని, టీఆర్ఎస్ ప్రభుత్వం చేయలేని పనిని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేసి కేంద్రమంత్రి నీ కలవటం శుభ పరిణామం అన్నారు. పరస్పర సహకారంతో సింగరేణి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో ఎగ్జిట్ లపై కాంగ్రెస్ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా వేశారు, తాము గతంలోని కేంద్రమంత్రి బివిఎల్ వర్మను తీసుకొని వచ్చి ఎగ్జిట్ విషయం లో చర్చించామని ఆ సమయం లోనే మాపై ఎన్నికల కోడ్ నెపం పెట్టి అప్పటి నాయకులు కేసులు పెట్టించారన్నారు. మీరు చేసిన పనులు గొప్పగా చెప్పుకోవటం తప్పులేదని పక్కవారి పనులు కూడా మావేనని చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యామ్ రాథోడ్, చావా కిరణ్, విజయ్, జొన్నలగడ్డ నరేష్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి, శ్రీనివాస్ విజయ్ కార్తీక్, తెనాలి అశోక్, నాగరాజు, నరసింహారావు, నరసింహామూర్తి, సుభాని మెరుగు శేషగిరిరావు, శివ యాదవ్, నరేష్, రహమతుల్లా లక్ష్మీనారాయణ, నాగరాజు, ప్రభాకర్ రెడ్డి ,చంద్రమోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం

**ఖమ్మం ప్రతినిధి జూన్ 24 ప్రజా జ్యోతి:** ఖమ్మం ఎంపీ గా రామసహాయం రఘు రాం రెడ్డి మంగళవారం పార్లమెంట్ లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి..భారీ మెజారిటీ సాధించి, రాష్ట్ర%శీ%లోనే రెండో స్థానంలో నిలిచి న విషయం విదితమే. తాజాగా పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమైన నేపథ్యంలో రెండో రోజైన మంగళవారం లోక్ సభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. తెలంగాణ ఎంపీల తరపున హాజరయ్యేందుకు ఇప్పటికే ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు ఢిల్లీ చేరుకున్నారు. రఘురాం రెడ్డి ప్రమాణ స్వీకారం కోసం ఉభయ జిల్లాల నుంచి పలువురు ముఖ్య నాయకులు కూడా తరలివెళ్లారు.

# మహిళ మెడలో బంగారపు గొలుసు చోరీ

**ఎర్రుపాలెం, జూన్ 24, ప్రజాజ్యోతి:** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గౌర్రాజు మహేశ్వరి అనే మహిళ మెడలో గొలుసు గుర్తు తెలియని వ్యక్తి చోరీ చేసిన సంఘటన చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేష్ తెలిపిన వివరాల ప్రకారం మహేశ్వరి అనే మహిళ, తన భర్తతో కలిసి గ్రామ సమీపంలోని వైన్ షాప్ దగ్గరలో తినుబండారాల దుఖాణం నడుపుతున్నారు. సోమవారం ఉదయం ఆమె తన షాప్ వద్ద ఉన్నప్పుడు గుర్తు తెలియని వ్యక్తి వెంకటాపురం వైపు నుండి బైక్ పై వచ్చి తన బైక్ దిగి ఆ మహిళ దగ్గరికి వచ్చి మాట్లాడుతూ చుట్టుపక్కల ఎవరూ లేరని నిర్ధారించుకుని మహిళ మెడలో ఉన్న 40 గ్రాముల బంగారం, సుమారు మూడు లక్షల రూపాయల విలువ చేసే బంగారు గొలుసును బలవంతంగా లాక్కుని వెంటనే తన బైక్ వేసుకుని జమలాపురం వైపు పారిపోయాడు. మహిళ వెంటనే తేరుకుని



లబోదిబో మంటూ వెళ్లి పోలీస్ లకు పిర్యాదు చేసింది. పోలీస్ లు వెంటనే కేసు నమోదు చేసి సంఘటనా స్థలాన్ని వైరా ఏ సి పి రెహ్మాన్, సి ఐ మధు, ఎస్సై వెంకటేష్ లు స్వయంగా వెళ్ళి పరిశీలించారు. దొంగ పారిపోయిన రూట్ లో సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు వారు తెలిపారు.

# హామీల అమలుకు ఒత్తిడి చేస్తాం: పిట్టల రవి

**కారేపల్లి, జూన్ 24, ప్రజాజ్యోతి:** పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి వేసిన మతోన్మాద ఎత్తు చిత్తు అయిందని సిపిఎం సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు పిట్టల రవి అన్నారు. సోమవారం కారేపల్లి లోని వైఎస్సాన్ గార్డెన్ లో నిర్వహిస్తున్న రాజకీయ శిక్షణ తరగతులకు సిపిఎం మండలం కార్యదర్శి కే నరేంద్ర ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన శిక్షణ తరగతులలో పిట్టల రవి మాట్లాడుతూ ఉత్తరాది రాష్ట్రాల్లో బిజెపి అభివృద్ధిని పక్కనపెట్టి మతోన్మాద అరాచకాలతో రాజకీయపబ్బంకు చేసిన ప్రయత్నం బెడిసి కొట్టిందన్నారు. దక్షిణాది రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీల పొత్తులు, ఓట్ల బదలాయింపులతో గట్టెక్కిందన్నారు. రాజకీయ చైతన్యం ద్వారానే బూర్జువా పార్టీల ఎత్తులు, జిత్తులను అర్థం చేసుకోగల్గుతారన్నారు. రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో కొర్రీలు లేకుండా అమలు చేయాలని డిమాండ్ చేశారు.




రైతు రుణమాఫీ, రైతు భరోసాలను ప్రతి రైతుకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వజ్జా రామారావు, తలారి దేవప్రకాష్, బానోతు బన్సీలాల్ రేగళ్ల మంగయ్య, కరపటి సీతారాములు, అజ్మీర్ శోభన్ ,కొండాబోయిన ఉమావతి, ఎరిపోతు భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాటలు ప్రభుత్వం కాదు...కాంగ్రెస్ చేతల ప్రభుత్వం

**భూ నిర్వాసితులు 100 మంది రైతులకు 10 కోట్ల రూపాయలు... సీతారామ ప్రాజెక్టు పరిహారం.**

**మాటకు కట్టుబడి ఉండే ప్రభుత్వం కాంగ్రెస్...ఎంఎల్ఏ**



**సత్తుపల్లి జూన్24 ప్రజా జ్యోతి. ఆర్. సి:** ఏళ్ళబడి తిరిగిన నెరవేరని రైతుల కల,100 మంది రైతులు 4 సంవత్సరాలు భూమి కోల్పోయి కూడా పరిహారం దక్కని పరిస్థితిలో సమస్యను యాతాలకుంట రైతులు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే మంత్రులు బట్టి విక్రమార్క ,తుమ్మల నాగేశ్వరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో మంత్రి యాతాలకుంట సీతారామ ప్రాజెక్టు పరిశీలించి కేవలం 75 రోజులలో మీ డబ్బులు జమ అవుతాయని హామీ ఇవ్వడం తోటి ఇచ్చిన మాట ప్రకారం సోమవారం వంద మంది రైతులు 10 కోట్ల రూపాయలు వారి అకౌంట్లో జమ అయినవి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రైతులు విసిగి వేశారని కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. మంత్రుల అండదండలు మెండుగా ఉన్నాయని నియోజకవర్గ అభివృద్ధికి డోకా లేదని, గతంలో రైతులు కలెక్టర్ల దగ్గర కు అధికారుల దగ్గరకు తిరిగి ఇబ్బంది పడ్డారని కాంగ్రెస్ టైంలో రైతులు ఇబ్బంది పడే అవకాశం లేదని రైతుకి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని, రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం అని, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

# విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం జూన్ 24 ప్రజా జ్యోతి:** ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ జ్యోతిరావు పూలే ప్రాంగణంలో విశ్వ సమాజం ఆవిర్భావ సభ పోస్టర్ లను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నెల 30న ఆదివారం ఉదయం 11 గంటలకు వరంగల్ హనుమకొండ పద్మాక్షి టెంపుల్ రోడ్ జయకృష్ణ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ విశ్వ సమాజం ఆవిర్భావ సభ ను నిర్వహిస్తున్నామని అన్నారు . కావున అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు దురుసోజు రమేష్ (టి.వి.వి), సీనియర్ జర్నలిస్టు చిర్ర రవి, టిపిజెఏసీ జిల్లా కన్వీనర్ డి విజయ్, జి నరేంద్ర, తెలంగాణ బంజర్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ నుంచి బి శోభన్ నాయక్ , ఉపాధ్యాయులు కే నాగేశ్వరావు, భారత యాదవ్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు అల్లిక సంతోష్ యాదవ్, ప్రజా గాయకుడు పాగి వెంకన్న , బి.రాంబాబు, ఎం. శ్రీనివాస రావు, తెలంగాణ వికాస్ సమితి నుంచి ములక సురేష్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు .



# రెన్యువల్‌కు అనుమతి ఇవ్వాలని అతిథి అధ్యాపకుల విన్నపము.



**కారేపల్లి,జూన్ 24, ప్రజా జ్యోతి :** అతిథి అధ్యాపకులుగా మేము చేసే సేవ,సహకార దృక్పథాన్ని దృష్టిలో ఉంచుకొని ఇంటర్మీడియట్ కమిషనర్ అండ్ డైరెక్టర్ పెద్ద మనసుతో రెన్యువల్ అనుమతి ఇవ్వాలని సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు కృష్ణవేణి, యాకుబ్ పాషా,సుధీర్ లు సోమవారం ఒక సమావేశంలో మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాలుగా అడ్మిషన్,ఉత్తమ బోధన, ఉత్తీర్ణత శాతం పెంచుటలో అతిథి అధ్యాపకులుగా విద్యార్థులను తీర్చిదిద్దుటలో గణనీయంగా కృషి చేస్తున్నాము,ఈ విద్యా సంవత్సరానికి గాను గత నెల 15వ తారీకు నుండి గ్రామాలలోని ప్రతి ఇంటికి తిరుగుతూ విద్యార్థులను కళాశాలలో చేర్పించుటలో ప్రధాన భూమిక పోషించామని అన్నారు. ఇంటర్మీడియట్ కమిషనర్ అండ్ డైరెక్టర్ నుంచి తమకి రెన్యూవల్ అనుమతి రాకపోయినప్పటికీ విద్యార్థులు నష్టపోకుండా కళాశాలకోసం తమ వంతు సహకారాన్ని అందిస్తున్నామన్నారు.తమపై దయ తలచి ఇంటర్మీడియట్ కమిషనర్ రెన్యువల్ అనుమతి ఇవ్వాలని ఈ సందర్భంగా వారు కోరారు.

## యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి**



**మధిర 24 జూన్ ప్రజా జ్యోతి :** యువత మత్తు పదార్థాలకు గంజాయికి దూరంగా ఉండాలని మధిర రూరల్ ఎస్ఐ లక్ష్మీ భార్గవి సూచించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం కారణంగా యువత జీవితాలు దుర్భరమవుతున్నాయని అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను పాడు చేసుకుంటున్నారని అన్నారు. గంజాయిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. ఇప్పటికే బృందాలుగా ఏర్పడి ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. గంజాయి రహిత గా చేయాలన్నదే తమ ధ్యేయమని అన్నారు. గంజాయికి బానిసలుగా మారి యువత తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకొంటుందని, దాని వల్ల తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని కోరారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని అన్నారు. గంజాయి రహిత మధిర కోసం కృషి చేస్తామన్నారు.

# గంజాయి కేసులో నిందితులకి 10 సంవత్సరాలు జైలు శిక్ష

**ఖమ్మం లీగల్ జూన్ 24 ప్రజా జ్యోతి:** ఖమ్మం పట్టణం నకు చెందిన పడిమల శివ , బానోత్ లక్ష్మణ్, సంగెపు భాస్కర్ లకు గంజాయి కేసులో 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు నిందితులకు యాభై వేల రూపాయల జరిమానా విధిస్తూ ఖమ్మం మొదటి అదనపు జిల్లా న్యాయాధికారి కె.ఉమాదేవి సోమవారంతీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం ది 28.03.2022 రోజున ఖమ్మం పట్టణములోని శ్రీ శ్రీ సర్కిల్ వద్ద ఖమ్మం-1 ఎక్సైజ్ పోలీసు లు తనిఖీలు నిర్వహించగా, నిందితులు హొండా ఆక్టివ స్కూటర్ పై అక్రమంగా (04) కేజీల గంజాయిని వారి వద్ద నుండి స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసి, నిందితులను రిమాండ్ కు తరలించి, అట్టి కేసును దర్యాప్తుచేసి కోర్టు లో చార్జీషీట్ దాఖలు చేయగా, అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావడంతో పైవిధంగా తీర్పు చెప్పారు.

# వద్దిరాజు రవిచంద్ర కు నామ శుభాకాంక్షలు

**రాజ్యసభ లోపల బయట బాగా పోరాడారు**

**భవిష్యత్ లో మరింత చైతన్యవంతమైన పాత్ర**

**మాజీ లోక్ సభా పక్ష నేత మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు ఆకాంక్ష**




**ఖమ్మం ప్రతినిధి జూన్ 24 ప్రజా జ్యోతి:** రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ గా పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు నియమించడం పట్ల పార్టీ మాజీ లోక్ సభ పక్ష నేత, మాజీ ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేసి, ఆయన్ని అభినందించి, శుభా కాంక్షలు తెలియజేశారు. కేసీఆర్ ఆశీస్సులతో ఆయన ఇటీవలే రెండో సారి రాజ్య సభకు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం విదితమేనని, బీసీ వర్గానికి చెందిన రవిచంద్రను.. బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ ఉపనేతగా నియమించడం అభినందనీయమని అన్నారు. పార్టీ ఆదేశాల మేరకు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర విభజన సమస్యలు, రాష్ట్రానికి రావా ల్సిన నిధులు, ప్రాజెక్టులు సాధనకు గతంలో లోక్ సభ నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించి, క్రియా శీలక పాత్ర పోషించారని నామ పేర్కొన్నారు. రాజ్యసభ సభ లోపల, బయట రాష్ట్ర సమస్య లపై విభిన్నమైన రీతిలో పోరా డిన నాయకుడని, అందుకే తాను రెండోసారి కూడా ఆయన్ని రాజ్యసభ కు పంపిం చాలని కేసీఆర్ ను కోరడం జరిగిన సంగతిని గుర్తు చేశారు. భవిష్యత్ లో వద్దిరాజు రవి చంద్ర డిప్యూటీ లీడర్ గా మరిం త చైతన్యవంతమైన పాత్ర పోషిస్తారని నామ నాగేశ్వర రావు ఆకాంక్షించారు.

**రామచంద్రయ్య మృతికి నామ సంతాపం**

మణుగూరు ప్రాంతానికి చెందిన డోలు వాయిద్య జానపద కళాకారుడు , పద్మశ్రీ అవార్డు గ్రహీత సకిని రామచంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందడం పట్ల మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వేరొక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేసి, నివాళ్ళు ర్పించారు. జానపద కళల్లో ఆయనకు ఆయనే సాటి అని కొనియాడారు. వన దేవతల చరిత్రను ప్రజలకు వివరించడంలో ఆయన దిట్ట అని పేర్కొన్నారు. అంతరించిపోతున్న జానపద కళలను ఆయన కాపాడారని అన్నారు. ఆయన కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు..వారి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని నామ నాగేశ్వరరావు కోరారు.

# తుమ్మలపల్లి సావిత్రి అక్రమ భూ రిజిస్ట్రేషన్ ను ఖండిస్తున్నాం

**టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ**







**ఖమ్మం జూన్ 24 ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరంలో స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ (డి) పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల సత్యనారాయణ మాట్లాడుతూ కొనిజర్ల మండలం , గోపారం గ్రామానికి చెందిన గుర్రం రామకృష్ణ యొక్క తల్లి గుర్రం చంద్రమ్మ గుర్రం సత్యం. మొత్తం భూమి 3.20 (మూడు ఎకరాల 20 కుంటలు). సర్వే నెంబర్ 60/2. దీనిలో (1) ఎకరము 20 కుంటలు చిన్న కుమారుని పేరు వెంకటేశ్వర్లు పై రిజిస్టర్ అయినది . మిగిలిన రెండు ఎకరాల భూమిని , గుర్రం రామకృష్ణ తల్లి గుర్రం చంద్రమ్మ మతిస్థిమితం లేకుండా ఉన్నప్పుడు ఆ రెండు ఎకరాల భూమిని కుమారుల సంతకం లేకుండా తన చెల్లెలు తుమ్మలపల్లి సావిత్రి అక్రమమార్గాన ఫోర్జరీ సంతకం చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నది . సోదరుల సంతకాలు లేకుండా తన సోదరి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకోదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు . తుమ్మలపల్లి సావిత్రి తన కొడుకు నరేష్ కలిసి గుర్రం రామకృష్ణ మతిస్థిమితం లేని తల్లిని ఎమ్మార్వో ఆఫీస్ వద్దకు తీసుకొని వెళ్లి సోదరుల సంతకం లేకుండా అక్రమ మార్గంలో భూమిని రిజిస్ట్రేషన్ చేసుకోవడం పెద్ద క్రిమినల్ కేసుగా భావిస్తున్నాం అని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని పత్రిక ముఖంగా వేడుకున్నారు . గుర్రం సత్యం పారికత్తులలో తన నలుగురు కుమారులు పేర్లు మాత్రమే చెప్పారు గానీ ఎక్కడా తుమ్మలపల్లి సావిత్రి పేరు చెప్పలేదు . ఎప్పుడో పెండ్లయి అత్తగారింటికి వెళ్లిపోయిన తుమ్మల సావిత్రి మతిస్థిమితం లేని తల్లిని దొంగతనంగా తీసుకొని పోయి ఎమ్మార్వో ఆఫీస్ లో డబ్బులు పంచి అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపించారు . తుమ్మలపల్లి సావిత్రి తన పేరు మీద దొంగతనంగా అక్రమ మార్గంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్న తన అన్న గారైన గుర్రం రామకృష్ణ రెండు ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ గనుక చేయించకపోతే ఆదివాసీ మహిళలతో ఇంటిని ముట్టడించడమే కాకుండా, ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసి ప్రభుత్వం చేత ఆ రెండు ఎకరాల భూమిని గుర్రం రామకృష్ణ స్వాధీనం చేయించేవరకు మా పోరాటం ఆగదని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో గుర్రం రామకృష్ణ పెద్ద అల్లుడు దొడ్డపనేని నాగేశ్వరరావు , పెద్ద కుమార్తె వెంకటరమణ , చిన్న కుమార్తె రాయల సంధ్య పాల్గొనడం జరిగింది

# టిజిఓస్ రాష్ట్ర అధ్యక్షులు ఏలూరికి వినతిపత్రం ఇచ్చిన ఉపాధిహామీ ఉద్యోగుల జేఏసీ





**పే స్కేల్ సమస్యను వివరించిన రాష్ట్ర,జిల్లా జెఏసి నేతలు**

**ఖమ్మం జూన్ 24 ప్రజా జ్యోతి:** ఉపాధిహామీ పథకంలో గత 18 సంవత్సరాలుగా పని చేస్తున్న ఉద్యోగులకు పే స్కేల్ వర్తింపజేయాలని కోరుతూ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం (టిజిఓస్) రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావుని రాష్ట్ర జేఏసీ చైర్మన్ లింగన్న మరియు ఖమ్మం జిల్లా జేఏసీ చైర్మన్ కోటయ్యల ఆధ్వర్యంలో ఉద్యోగులందరూ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జెఏసి నేతలు వివరణ ఇస్తూ.. ఉపాధి హామీ పథకంలో 18 ఏళ్లుగా పనిచేస్తూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు ఉపాధిని కల్పిస్తూ వారి జీవన ప్రమాణాలు పెంచడంలో ముందున్నారని, కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఉపాధి కల్పిస్తూ ఆర్థిక వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఈ సందర్భంగా ఏలూరి శ్రీనివాస రావు మాట్లాడుతూ.. ఉపాధి హామీ ఉద్యోగుల పే స్కేల్ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి మరియు జిల్లా మంత్రుల దృష్టికి తీసుకువెళ్లి పే స్కేల్ సమస్య సాధన దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నేతలు మోహన్ రావు, వెంకటరామిరెడ్డి, విజయ్, జిల్లా జేఏసీ నేతలు సంతోష్ కుమార్, దామాల.వెంకటేశ్వర్లు(సిఎం), పి.మనోహర్ రావు, అప్పారావు,విజయ్, డేవిడ్ రాజు,శ్రీ రాణి, నాగరాజు,లక్ష్మీనారాయణ, అనురాధ,శ్రీను,శేషగిరిరావు, రవి మరియు ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఐటీఐలకు మహర్దశ

**ఉమ్మడి జిల్లాలో మూడు...**

రాష్ట్ర వ్యాప్తంగా 65 ఐటీఐలను ఏసీటీలుగా మార్చాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. మొదటి విడతగా 20 ఐటీలను ఏటీసీలుగా మార్చు తారు. ఇందులో భాగంగా ఉమ్మడి వరంగల్‌లోని మూడు ఐటీఐలు ఏసీటీసీలుగా మారనున్నాయి. వరంగల్. ఏటూరునాగారం, భూపాలపల్లిలోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ (బాలురు)లు వీటిలో ఉన్నాయి. వీటితో పాటు కాజీపేటలోని మరో ప్రభుత్వ ఐటీఐ కూడా ఏటీసీగా మారనున్నది. ఈ ఒక్కొక్క దానిపై రూ.50కోట్ల వరకు ఖర్చు చేస్తారు. టాటా టెక్నాలజీ లిమిటెడ్ (టీటీఎల్) సహకారంతో రూ.2324 కోట్ల వ్యయంతో వీటిని అప్ గ్రేడ్ చేస్తారు. ఐటీఐ సర్కిల్ డెవలప్‌మెంట్ అప్‌గ్రేడేషన్ ప్రాజెక్టులో భాగంగా ఈ ఐటీఐలలో ఆధునిక పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇస్తారు. ఇందులో కోసం ఆధునాతన సామగ్రిని, సాంకేతికతను ఏర్పాటు చేస్తారు. ప్రత్యేక నిపుణులతో ఇందులో విద్యార్థులకు శిక్షణ ఇస్తారు.

**ఏటీసీల్లో ఆరు కొత్త కోర్సులు**

ఆధునాతన సాంకేతికత పరిజ్ఞానం పెరిగింది. పారి శ్రామిక రంగంలో అనేక మార్పులు వచ్చాయి. నూత న సాంకేతిక ప్రక్రియలతో అవి నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఐటీఐలో నేర్చుకున్న కోర్సులు బయట ప్రపంచంలో ఉద్యోగావకాశాలను కల్పించడం లేదు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా సరి కొత్త కోర్సులను అభ్యసించినప్పుడే భవిష్యత్తు ఉంటుం ది. టాటా వంటి కంపెనీలకు అవసర మైన సిబ్బంది దొరకకపోవడానికి కారణం పాత ట్రేడ్‌లనే విద్యార్థులు నేర్చుకోవడం. ఈ కొరతను తీర్చడానికి టీటీఎల్ విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లను తట్టుకొని ఉపాధి అవకాశాలు పొందగలి గేలా వారిలో వృత్తిపరమైన నైపుణ్యాన్ని పెంపొందించే లక్ష్యంగా భాగంగా ఐటీఐ సర్కిల్ డెవలప్‌మెంట్ అప్‌గ్రేడేషన్ ప్రాజెక్టులో భాగస్వామి అయింది. ఇందులో భాగంగా టీటీఎల్ ప్రస్తుత పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా. ముఖ్యంగా తమ కంపెనీ కి సరిపడే వృత్తినిపుణులను తయారు చేయడానికి ఆరు ఆధునాతన ట్రేడ్‌లను ఈ ఏసీటీల్లో ప్రవేశపెట్టనున్నది.

# ఖమ్మం కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల ధర్నా







**జీవో నెంబర్ 10 రద్దు చేయాలి**

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**ఏఐటియుసీ డిమాండ్**

**ఖమ్మం జూన్ 24 ప్రజా జ్యోతి:** ఖమ్మం నగరం కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్వాడి టీచర్లు ఆయాలకు అరకొరగా రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ టి ఆర్ ఎస్ ప్రభుత్వం ఇచ్చిన జీవో నెంబర్10ని రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సింగు నరసింహారావు, అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ సిహెచ్.సీతామహాలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడి అసోసియేషన్ రాష్ట్ర పిలుపుమేరకు ఖమ్మం కలెక్టరేట్ ముందు అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ ధర్నా జరిగింది ఈ ధర్నాలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు గత సంవత్సరం టిఆర్ఎస్ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్లకు లక్ష రూపాయలు ,50,000 చొప్పున రిటైర్మెంట్ బెనిఫిట్ నిర్ణయిస్తూ జీవో నెంబర్ 10 విడుదల చేశారు ఈ జీవో వల్ల అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు తీవ్రంగా నష్టపోతున్నామని భావించి రాష్ట్రంలో సెప్టెంబరు 11వ తేదీ నుండి 24 రోజులు సమ్మె నిర్వహించారు ఈ సమ్మె సందర్భంగా ఆనాటి ఆర్థిక మంత్రి హరీష్ రావు యూనియన్లతో చర్చలు జరిపి అంగన్వాడీ టీచర్ కు రెండు లక్షలు ఆయాకు ఒక లక్ష రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తామని హామీ ఇచ్చారు అలాగే సమ్మె కాలపు వేతనాలు కూడా చెల్లిస్తామని చెప్పారు కానీ ఆచరణకు నోచుకోలేదు సమ్మె సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అంగన్వాడి సమ్మె శిబిరాలను సందర్శించారు అంగన్వాడి టీచర్ల ఆయాల డిమాండ్లు న్యాయ సమతమైనవని తామ అధికారంలోకి వస్తే అవన్నీ అమలు చేస్తామని హామీ ఇచ్చారు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఇచ్చిన హామీల అమలు చేయడానికి ఏమాత్రం ప్రయత్నం చేయటం లేదు. ఏ జీవో నెంబర్ 10 24వలన నష్టపోతున్నామని 24 రోజుల సమ్మె చేశారో అదే జీవోను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులకు ఆదేశాలు ఇవ్వటం విడ్డూరంగా ఉందని వారన్నారు. ఇప్పటికే అస్సాం, గోవా లాంటి రాష్ట్రాల్లో అంగన్వాడీ టీచర్ కు ఆరు లక్షలు, ఆయాకు మూడు లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇస్తున్నారు ఆ రాష్ట్రాల్ని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా రిటైర్మెంట్ బెనిఫిట్ అమలు చేయాలని డిమాండ్ చేసారు ఇవే కాకుండా అంగన్వాడీ టీచర్లు ఆయాలు క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివిధ డిపార్ట్మెంట్ల పని అంగన్వాడి వర్కర్లతో చేయించడం వలన ఫ్రీ స్కూల్ పిల్లల హాజరు తగ్గిపోతుందని ప్రైవేటు కాన్వెంట్లు పుట్టగొడుగుల్లా వీధికి ఒకటి వస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని ప్రైవేట్ కాన్వెంట్ల వలన అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలు ప్రైవేట్ కాన్వెంట్లకు వెళ్తున్నారని దీనివలన అంగన్వాడి కేంద్రాలు నిర్వీర్యం అవుతున్నాయని ఆదవేదన వ్యక్తం చేశారు. నాణ్యమైన సెల్ ఫోన్లు ఇవ్వకుండా ఆన్లైన్ వర్క్ చేయమని ప్రభుత్వాం నుండి వత్తడి వస్తుందని ఈ ఒత్తిడి వలన అధికారులతో సహా అంగన్వాడీ కార్యకర్తలు ఫోన్లు పని చేయకపోవడం వలన ఆన్లైన్ వర్క్ చేయలేకపోతున్నారని నాణ్యమైన ఫైవ్ జి ఫోన్లు అందించి యాప్ లు తగ్గించి పని భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడి కార్యకర్తలు వేతనాలు నెల నెల వేయకపోవడం వలన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన 6 గ్యారంటీలు అంగన్వాడి కార్యకర్తలకు ఆయాలకు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఎన్నికల ముందు అంగన్వాడీలకు 18000/ వేతనం చెల్లిస్తామని మేనిఫెస్టోలో పెట్టారో దానిని అమలు చేయాలని అన్నారు. బిఎల్ ఓ డ్యూటీలు రద్దు చేయాలని అన్నారు. అనంతరం జెసికి నాయకత్వం వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎం.విజయ కుమారి, ఎస్ కె. హస్నాబీ, దసునీత, శ్రీదేవి, మరియమ్మ, శివరంజని, ఆదిలక్ష్మి, ఝాన్సీ మాలోతులక్ష్మి, రేవతి, శివ జ్యోతి, గిరిజ, కే.లక్ష్మి ఖమ్మం అర్బన్ ఖమ్మం రూరల్ కామేపల్లి ప్రాజెక్టుల నుండి ఆయాలు టీచర్లు పాల్గొన్నారు.

## ప్రభుత్వ గురుకులాలు, వసతి గృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలి అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్





**ఖమ్మం ప్రతినిధి జూన్ 24 ప్రజా జ్యోతి:** ప్రభుత్వ గురుకులాలు, వసతిగృహాల నిర్వహణ మెరుగ్గా చేపట్టాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ శాఖల అధికారులు, ఆర్సిఓ లు, వసతిగృహ, గురుకులాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్, నిర్వహణపై సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పరిశుభ్రత, వసతి, భోజన సదుపాయాల్లో ఎక్కడ లోపాలు లేకుండా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు. లోగడ మిగులు కిరాణా సరుకులు తీసి, తాజా సరకులు వాడాలన్నారు. మెనూ ఖచ్చితంగా పాటించాలని, మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం, కూరలు, పండ్లు, గుడ్లు అందజేయాలన్నారు. నాణ్యతా లోపాలను ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు రాండం గా తనిఖీలు చేపడతారని, నిర్వహణలో నిర్లక్ష్యం కనిపిస్తే, చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమీక్ష లో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, సంక్షేమ శాఖల ఆర్సీవోలు, వసతిగృహాలు, గురుకులాల ప్రిన్సిపాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారం వెంటనే చేపట్టాలి- అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్

**ఖమ్మం ప్రతినిధి జూన్ 24 ప్రజా జ్యోతి:** ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి, త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం చేపట్టి, ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను పరిష్కార నిమిత్తం ఆదేశిస్తూ, సంబంధిత శాఖల అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండలం రాజారం గ్రామం నుండి ఈదబోయిన మల్లయ్య, తనకు సర్వే నెం. 1601 లో 12 కుంటల భూమి కాల్వ భూసేకరణ క్రింద తీసుకున్నట్లు, నష్టపరిహారం రాలేదని, ఇప్పించుటకు కోరగా, జిల్లా ఇర్రిగేషన్ అధికారిని తగుచర్య కై అదనపు కలెక్టర్ ఆదేశించారు. బోనకల్ మండలం నారాయణపురం నుండి కాట్ర రామకృష్ణ, సర్వే నెం. 257, 258, 259 లలో. 4.12 కుంటల భూమిలో తమ తండ్రి వాటా నుండి 2.12 కుంటల భూమికి గాను 1.30 కుంటల భూమి మాత్రమే పాస్ బుక్ లో నమోదు అయినట్లు, మిగతా భూమి నమోదుకు కోరగా, బోనకల్ తహశీల్దార్ ను పరిశీలించి, చర్యలకై ఆదేశించారు. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం నుండి ఏ. పద్మ, తమ భూమి, విజయవాడ-నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే క్రింద సేకరణ చేశారని, స్థల స్వభావం మార్పు చేసి, మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో ను తగుచర్య కై ఆదేశించారు. స్థానిక మామిళ్లగూడెం నుండి జి. రంగమ్మ, తనకు స్వాతంత్ర్య సమరయోధుల క్రింద గుడిమల్ల సర్వే నెం. 289 లో 2011 లో ఇంటి స్థలం ఇచ్చారని, అట్టి స్థలం గుట్టలతో ఇల్లు కట్టుకోవడానికి అనువుగా లేదని, అనువుగా ఉన్న మరో స్థలం ఇప్పించగలందులకు కోరగా, ఖమ్మం ఆర్డీవో ను తగుచర్యకై ఆదేశించారు. విఎం. బంజర, పెనుబల్లి మండలం నుండి బండారు మణికంఠ, తనకు ఉపాధి కొరకు మీసేవా కేంద్రం మంజూరు కు కోరగా, ఇడిఎం కు తగుచర్య కై అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం, ఖానాపురం హావేలి లో స్వాతంత్ర్య సమరయోధులకు సర్వే నెం. 37 లో ఇచ్చిన ప్లాట్లకు మౌళిక సదుపాయాల కల్పనకు ప్లాటుదారులు కోరగా, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ ను పరిశీలించి, తగుచర్యకై ఆదేశించారు. ఖమ్మం నుండి భూక్యా జ్యోతి, తాను ఏఎన్ఎం గా పనిచేసినట్లు, వైద్య, ఆరోగ్య శాఖలో ఏఎన్ఎం పోస్టు ఇప్పించగలందులకు కోరగా,



జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి ని పరిశీలనకై ఆదేశించారు. చందుపట్ల గ్రామం, కల్లూరు మండలం నుండి తిరుపతి రావు, తన కుమార్తె పరీక్ష వ్రాయగా, పాల్వంచ టిజి డబ్ల్యూఆర్ఎస్ లో సీటు వచ్చినట్లు, దగ్గరలోని కల్లూరు సాంఘీక సంక్షేమ గురుకులం లో సీటు ఇప్పించుటకు కోరగా, పరిశీలనకై జిల్లా సాంఘీక సంక్షేమ అధికారిని ఆదేశించారు. ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం నుండి ఎస్ కె. జాని మహ్మద్ తనకు ఇల్లు, పెన్షన్ మంజూరు కు కోరగా, పరిశీలనకై తహశీల్దార్ ను ఆదేశించారు. కొనిజర్ల మండలం సింగరాయపాలెం గ్రామం నుండి ఎస్కె. ఉబెదుల్లా, తనకు వికలాంగుల పెన్షన్ మంజూరుకు కోరగా, తగుచర్యకై డిఆర్డీవో ని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమ అనంతరం అధికారులతో, అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించి, సీఎంఓ ప్రజావాణి దరఖాస్తులు జిల్లాల్లో వివిధ శాఖలకు సంబంధించి 328 పెండింగులో ఉన్నట్లు, ఇట్టి దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, డిఆర్వో ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు హర్షనీయం

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు**

**పైలట్ ప్రాజెక్టుగా మధిర నియోజకవర్గాన్ని ఎంపిక చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకి ప్రత్యేక కృతజ్ఞతలు**



**మధిర జూన్ 24 ప్రజా జ్యోతి:** ప్రతీ నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఒకే చోట ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఓబీసీ,మైనారిటీ గురుకులాలు ఏర్పాటు చేయడం అనేది గొప్ప నిర్ణయం అని, దీని వల్ల అన్ని వర్గాల్లో ఉన్న ప్రతి పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యని మరియు వసతిగృహం అందిస్తారు అని తద్వారా పోటీతత్వం పెరుగుతుంది అని, కుల మత వివక్ష తొలగిపోతుంది అని తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ గా తెలంగాణ రాష్ట్రంలో కొడంగల్, మధిర నియోజవర్గాల్లో ఏర్పాటు చేసేందుకు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీలను నెరవేర్చే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు..

# అంగన్వాడి బిల్డింగ్ నిర్మాణం వెంటనే పూర్తి చేయాలి

**తిరుమలాయపాలెం, జూన్ 24, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడి బడి కోసం గత ప్రభుత్వం నిర్మించిన బిల్డింగ్ కన్స్ట్రక్షన్ 80 శాతం పూర్తి అయి ఇంకా కొన్ని పనులు బిల్డింగు లో పూర్తికాకుండా నిలిచిపోయాయని కాంట్రాక్టర్ 80 శాతం పనులు చేసి అసంపూర్తిగా వదిలేశారని ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అంగన్వాడి బిల్డింగు కన్స్ట్రక్షన్ పూర్తిచేయాలని కొమ్ము పూలే, నితీష్ మహారాజ్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం తిరుమలాయపాలెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లు మూడు ఉన్నాయి, రెండు సెంటర్లకు సొంత బిల్డింగులు ఉన్నాయి, అంగన్వాడి సెంటర్ -2 కు మాత్రం, సొంత బిల్డింగు లేదు, అట్టి సెంటర్ ప్రస్తుతం ప్రాథమిక పాఠశాలలోనే వారి బిల్డింగ్ నందు నడిపిస్తున్నారు, మధ్యలోనే ఆగిపోయి ఉన్న అంగన్వాడీ బిల్డింగ్ లో గుర్తు తెలియని అపరిచిత వ్యక్తులు, కనీస సంస్కారం లేకుండా అసాంఘిక కార్యక్రమాలకు వినియోగిస్తున్నారని పిల్లల, ఆరోగ్యాలను , సంరక్షణను, దృష్టిలో పెట్టుకొని, పై అధికారులు అటువంటి అపరిచిత వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని. అలాగే పాలేరు నియోజకవర్గ శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ ,గృహ నిర్మాణ ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి నూతన%శీ%గా వచ్చిన ఖమ్మం జిల్లా కలెక్టర్ ఈ బిల్డింగ్ లోని మిగిలిన పనులను, అధికారులతో మాట్లాడి తలుపులు , కిటికీలు కింది ఫ్లోరింగ్ ను వేపించాలి, అని, జిల్లా కేంద్రం లో, మండల కేంద్రం లో ఇలా మిగిలి పోయిన వాటిని త్వరిత గతంగా పూర్తిచేసి, అట్టి అంగన్వాడి సెంటర్ బిల్డింగుల ను వాడుకలోకి తీసుకురావాలని, స్థానికగ్రామ ప్రజలు కోరుతున్నారు అని అన్నారు ఈ కార్య క్రమం లో కొమ్ము నితీష్ మహారాజు, కొమ్ము పూలే, ఎన్ సురేష్, మహారాజు, కె కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.



## కూరగాయలు, నిత్యఅవసర వస్తువుల ధరలను నియంతరించాలి.

# మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్ కు సిపిఐ వినతి



**ఖమ్మం జూన్ 24 ప్రజా జ్యోతి:** నిత్యావసర వస్తువులు. కూరగాయల ధరలు వెంటనే తగ్గించాలని మార్కెట్లో జరిగే దళారులు నుంచి ప్రజలను రక్షించాలని రైతు అమ్మే ధరకే ప్రజలకు అందించాలని పెద్ద మార్కెట్లో ధరల బోర్డును ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఆధ్వర్యంలో ప్రవీణ్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం మాట్లాడుతూ విషయాన్ని వివరించారు. జిల్లా కలెక్టర్, జేసీ వెంటనే స్పందించి నిత్యావసర వస్తువుల ధరలు నియంతరించాలిసిన అవసరం ఉందని సామాన్య ప్రజలు ఒక పూట కూడా తీనే పరిస్థితిలో లేరని టమాటా 100 రూపాయలు, ఆకు కూరలు ధరలు కూడ ఆకాశాన్ని అంటినయని సామాన్య ప్రజలు ఎవరు కూడా కొనే పరిస్థితి లేకుండా పోయిందని సలాం తీవ్రంగా విమర్శించారు. తక్షణమే అధికారులు ధరలు నియంతర పై దృష్టి పెట్టాలని ప్రజలను ఆదు కోవాలని సలాం డిమాండ్ చేశారు. ఈ కారిక్రమం లో నగర సహాయ కార్యదర్శి యానాలి సాంబాశివారెడ్డి, 3 టౌన్ కార్యదర్శి నూనె శేశిధర్, జ్వాలా నర్సింహారావు, బొల్లె పల్లి సత్యనారాయణ, అశోక్, సురేష్ నాయక్, తుమ్మల గడ్డ యాకుబ్, %ంఎ% ముజామ్మిల్, %ంఎ% కరీం, %ంఎ% అస్లాం, దుర్గనాధ్ తదితరులు పాల్గున్నారు.

# బాలికల పూర్తి చదువు - దేశ భవితకు వెలుగు

**పూరీ పఢాయీ దేశ్ కీ భలాయీ**

**7 వారాల క్యాంపెయిన్ ప్రారంభించిన తహశీల్దార్**



**బోనకల్, జూన్24, ప్రజాజ్యోతి:** బాలికల విద్య పట్ల సామాజిక వైఖరిని మార్చడానికి, అవగాహన పెంపొందించడానికి క్రై - చైల్డ్ రైట్స్ అండ్ యు వారి సహకారంతో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏడు వారాల పాటు నిర్వహించే పూరీ పఢాయీ దేశ్ కి భలాయీ అనే క్యాంపెయిన్ ను ప్రారంభించారు. స్థానిక కేజీబీవీ నందు జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మండల తహసిల్దార్ ఉన్నం చందర్ మాట్లాడుతూ 15 నుంచి 18 సంవత్సరాల వయసులో ఉన్నటువంటి ఆడపిల్లలు తమ యొక్క చదువును పూర్తిగా స్వేచ్ఛగా పూర్తి చేసుకునేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. ప్రతి ఒక్క అమ్మాయి జీవితంలో ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమిస్తూ జీవితంలో ఉన్నతస్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. సమాజంలో ఏ విధమైన లింగ అసమానతలు లేకుండా బాలికల యొక్క ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తి చేసినట్లయితే తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మరొక అతిథి మండల సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధుబాబు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో సెల్ ఫోన్ , సామాజిక మాధ్యమాలు పిల్లల యొక్క చదువుకు మరియు భవిష్యత్తుకు ఆటంకం కలిగిస్తున్నాయని అలాంటి వాటి పట్ల జాగరూకతతో ఉండాలని అదేవిధంగా ఆడపిల్లలు ఉండే పరిసరాలలో ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా తమను సంప్రదించవచ్చని అన్నారు. బాలికల విషయంలో ఏర్పడే భద్రతా సమస్యలను ఎదుర్కోవాలంటే విద్య మాత్రమే సరైన పరిష్కారం అని అందుకే ప్రతి ఒక్క ఆడపిల్ల సంపూర్ణ విద్యను ఎలాంటి వివక్ష లేకుండా పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా బాలల సంరక్షణ అధికారిణి శ్రీమతి విష్ణు వందన మాట్లాడుతూ బాలికలకు ఉన్నత మాధ్యమిక విద్యను అందించడం వల్ల బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేయవచ్చని, ఆ తర్వాత పెళ్లయి, తల్లయినపుడు ఆ తల్లీబిడ్డల ఆరోగ్యాలు మెరుగుగా ఉంటాయని, అంతేకాకుండా దీర్ఘకాలంలో ఆర్థికంగా నిలదొక్కుకోవచ్చనీ, తద్వారా వారు ఎదుర్కొనే పేదరిక పరిస్థితులను తొలగించుకోవచ్చని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యాశాఖ మండల నోడల్ అధికారి దామాల పుల్లయ్య మాట్లాడుతూ సాంస్కృతిక కట్టుబాట్లు, లింగ వివక్ష, బాల్య వివాహాలు, దూరం ప్రయాణించాల్సి రావడం, బాలికల భద్రత సమస్యలు మొదలగు వాటి వలన బాలికలు చదువు పూర్తి చేయకుండా అవరోధాలుగా ఉంటున్నాయని వీటి ద్వారానే డ్రాప్ అవుట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని వీటిని ఎదుర్కొనుటకు ఇలాంటి అవగాహన కార్యక్రమాలు మరియు ప్రత్యేక క్యాంపైన్లు ఎంతో దోహదం చేస్తాయని అన్నారు. ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ కె విజయకుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఈ పూరి పదాయి దేశ్ కి బలాయి అనే కార్యక్రమం జూన్ 24న మొదలై ఆగష్టు 15 వరకు గ్రామ, మండల మరియు జిల్లా స్థాయిలో వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తామని వీటితో పాటుగా సిగ్నేచర్ క్యాంపెయిన్ కూడా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమం అనంతరం అతిథులందరూ బాలికల సంపూర్ణ విద్యకు మద్దతుగా వారి సంతకాలను చేసి సిగ్నేచర్ క్యాంపెయిన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కమల, హెల్త్ సూపర్వైజర్లు సరస్వతి, స్వర్ణమార్త, ఎఫర్ట్ సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సురేష్, ఎఫర్ట్ సంస్థ సిబ్బంది, కేజీబీవీ ఇంటర్ విద్యార్థినులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేసిన సీపీఎం నాయకులు



**బోనకల్, జూన్ 24, ప్రజా జ్యోతి:** గ్రామ ప్రజలు డయేరియా వ్యాధికి గురై హాస్పిటల్ పాలవుతున్నారు. ఈ వ్యాధిని దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ప్రజలు నాన్ వెజ్ తినవద్దని, ఫంక్షన్లలో నాన్ వెజ్ ఉపయోగించవద్దని టమక వేయించాలని, ఆశ కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా తిరిగి డయేరియా వ్యాధిగ్రస్తులను గుర్తించి ప్రభుత్వ హాస్పిటల్ లో చేర్పించాలని, గ్రామంలో నీళ్లు నిలువ ఉన్న చోట, మంచినీటి బావులలో బ్లీచింగ్ పిచికారి చేయాలని బోనకల్ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కిరణ్ కుమార్ కి వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామ శాఖ కార్యదర్శి తెల్లాకుల శ్రీనివాస్, మాజీ వార్డ్ నెంబర్ ఉప్పర శ్రీను, పార్టీ నాయకులు గద్దె రామారావు ఉన్నారు.